e-Shram
Shramev Jayate
NATIONAL DATABASE OF UNORGANISED WORKERS

e-Shram
Shramev Jayate
NATIONAL DATABASE OF UNORGANISED WORKERS

# ‘ ఈ-శ్రమ్ ’ లో నమోదు చేసుకోండి..
# ప్రభుత్వ పథకాలను వినియోగించుకోండి...

దేశంలో కనీసం 45 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఉన్నారని ఆర్థిక సర్వే 2018-19 అంచనా వేసింది. కానీ ప్రభుత్వం దగ్గర అసంఘటిత రంగ కార్మికుల వివరాలు దాదాపుగా లేవు. కోవిడ్ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశంలో ఉన్న అసంఘటిత రంగ కార్మికుల వివరాలు నమోదు చేయడానికి కేంద్ర ప్రభుత్వ కార్మిక మరియు ఉపాధి కల్పన మంత్రిత్వశాఖ **‘ఈ-శ్రమ్’** అనే వెబ్‌సైట్‌ను ఆగష్టు **26**న ప్రారంభించింది.

విజయవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి కార్మికునికి 12 అంకెల సార్వత్రిక ఖాతా సంఖ్య కేటాయిస్తారు. వారికి ఈ కార్డు దేశమంతటా ఎక్కడికెళ్ళినా చెల్లుతుంది.

## ఎవరు నమోదు చేసుకోవచ్చు ?

16 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి వున్న అసంఘటిత రంగ కార్మికులు ఎవరైనా **‘ఈ-శ్రమ్’** కార్డు పొందడానికి అర్హులు. అంటే వలస కార్మికులు, భవన కార్మికులు, ఇటుక బట్టీ కార్మికులు, ఉప్పు గల్లీ కార్మికులు, చేతివృత్తుల వారు, ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కార్మికులు, మత్స్యకారులు, అంగన్‌వాడీ కార్మికులు, వీధి వ్యాపారులు, గృహకార్మికులు మొదలగు అందరూ నమోదు చేసుకోవచ్చు. ఒకటికంటే ఎక్కువ పనులు చేసేవారి విషయంలో ఎక్కువ ఆదాయం ఏవృత్తి నుండి అయితే వస్తుందో దానిని ప్రథమ వృత్తిగా పరిగణిస్తారు.

## ‘ఈ-శ్రమ్’లో నమోదు చేసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు :

- ☛ ప్రమాదవశాత్తు శాశ్వత అంగవైకల్యానికి 2 లక్షల రూపాయలు, పాక్షిక అంగవైకల్యానికి 1 లక్ష రూపాయలు చొప్పున ఇస్తారు.
- ☛ కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే రకరకాల అసంఘటిత రంగ కార్మికుల పథకాలను ‘ఈ-శ్రమ్’ కార్డు ద్వారా పొందవచ్చు.
- ☛ విపత్తు కాలంలో ప్రభుత్వం నుండి ఆర్థిక లేదా ఇతర సహాయం పొందడానికి సులభమౌతుంది.

## ‘ఈ-శ్రమ్’లో నమోదు చేసుకునే విధానం :

- ☛ మన దగ్గరలో ఉన్న ‘మీ-సేవ’కు వెళ్ళి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు లేదా నేరుగా వెబ్‌సైట్‌లో సెల్ఫ్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
- ☛ రిజిస్ట్రేషన్‌కి సంబంధించి కార్మికులు డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు. కానీ మనం ‘మీ-సేవ’లో రిజిస్ట్రేషన్ చేసుకుంటే యజమానికి డబ్బులు చెల్లించాల్సి వుంటుంది.
- ☛ రిజిస్ట్రేషన్ విజయవంతం అయినా తర్వాత ‘ఈ-శ్రమ్’ కార్డు ప్రింట్ తీసుకొని వర్కర్ దగ్గర ఉంచుకోవాలి.

## రిజిస్ట్రేషన్ కోసం కావాల్సిన పత్రాలు:

1. ఆధార్‌కార్డు
2. మొబైల్ నెంబరు (ఆధార్ నెంబర్‌తో లింక్ అయినది)
3. బ్యాంకు పాస్‌బుక్ (అకౌంట్ నెంబర్ మరియు IFSC కోడ్ కోసం)

**గమనిక :** ఆధార్‌తో ఫోన్ నెంబర్ లింక్ అవ్వని అభ్యర్థులు/ కార్మికులు దగ్గరలో ఆధార్ కేంద్రం / మీసేవ కేంద్రానికి వెళ్ళి కానీ బయోమెట్రిక్ రిజిస్ట్రేషన్ చేసుకోగలరు.

**రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఆఖరు తేదీ ఏమి లేదు.**

**గమనిక :** గంగరాజు మాడుగుల మండల కేంద్రంలో గల **ఎస్.ఆర్.శంకరన్ ఆదివాసీ సహాయ కేంద్రం**లో ప్రతి బుధవారం నాడు 20 మందికి ఉచితంగా **‘ఈ-శ్రమ్’** రిజిస్ట్రేషన్ చేస్తాం. ఆదివాసీలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము.

**పనిచేయు వేళలు** : ఉదయం **10** గం॥ల నుండి మధ్యాహ్నం **3** గం॥ల వరకు
**ప్రతీ శుక్ర, ఆదివారాలు సెలవు.**

**ఎస్.ఆర్.శంకరన్ ఆదివాసీ సహాయ కేంద్రం**
తహశీల్దార్ కార్యాలయం రోడ్, **జి.మాడుగుల**
పాంగి కృష్ణ - **8688794801**, వంతల భాస్కర్ - **6300567995**